08-10-2022 ప్రాత:మురళి ఓంశాంతి "బాప్ దాదా" మధువనం

"మధురమైన పిల్లలూ - మీ చదువు బుద్ధికి సంబంధించినది, బుద్ధిని శుద్ధంగా చేసుకునేందుకు ప్రవృత్తిలో చాలా యుక్తిగా నడుచుకోవాలి, ఆహార పానీయాల పత్యమునుంచాలి"

ప్రశ్న:- ఈశ్వరుని కార్య వ్యవహారము చాలా అద్భుతమైనది మరియు గుప్తమైనది, ఎలా?

జవాబు:- ప్రతి ఒక్కరి కర్మల లెక్కాచారాలను సమాప్తం చేయించే కార్య వ్యవహారము చాలా అద్భుతమైనది మరియు గుప్తమైనది. ఎవరు ఎంతగా తమ పాప కర్మలను దాచిపెట్టేందుకు ప్రయత్నించినా కానీ దాగలేవు. శిక్షలు తప్పకుండా అనుభవించవలసి ఉంటుంది. ప్రతి ఒక్కరి ఖాతా పైన ఉంటుంది, అందుకే తండ్రి అంటారు - తండ్రికి చెందినవారిగా అయిన తర్వాత ఏదైనా పాపము జరిగితే సత్యము చెప్పడముతో సగం క్షమించబడతాయి. శిక్షలు తగ్గుతాయి. దాచి పెట్టకండి. చిన్న దొంగ అయినా లక్ష యొక్క దొంగతో సమానమే... దాచి పెట్టడం వలన ధారణ జరగదు.

ఓంశాంతి. ఎవరి స్మృతిలో కూర్చున్నారు? పిల్లలు అర్థం చేసుకున్నారు, తల్లి తండ్రి అయిన బాప్ దాదా ఇప్పుడు వస్తారు, వచ్చి పిల్లలైన మనకు తమ వారసత్వాన్ని ఇస్తారు. బాబా నుండి మనం మళ్ళీ 5000 సంవత్సరాల క్రితం వలె స్వర్గం యొక్క వారసత్వాన్ని తీసుకుంటున్నాము. ఇది ప్రతి ఒక్కరి మనసులోనూ ఉంటుంది కదా. ఇప్పుడు ఈ నరకం రూపీ ప్రపంచానికి నిప్పు అంటుకోనున్నది. మీకు ఈ ప్రపంచంవారితో ఏ సంబంధమూ లేదు. మీ కోసం జ్ఞానము కూడా గుప్తముగా ఉంది అలాగే వారసత్వము కూడా గుప్తముగా ఉంది. లౌకిక తండ్రి వారసత్వమైతే ప్రత్యక్షంగా ఉంటుంది. ఇది తండ్రి యొక్క ఆస్తి అని ఉంటుంది. కళ్ళతో చూస్తారు. తండ్రిని కూడా చూస్తారు మరియు వారసత్వాన్ని కూడా చూస్తారు. ఇప్పుడు మన ఆత్మ గుప్తంగా ఉంది. ఈ కళ్ళతో ఆత్మనూ చూడలేరు, అలాగే పరమాత్మనూ చూడలేరు. లౌకిక సంబంధములో స్వయాన్ని శరీరముగా భావిస్తూ దీనిని (శరీరాన్ని) కూడా ఈ కళ్ళతో చూస్తారు మరియు శరీరాన్ని ఇచ్చినటువంటి తండ్రిని కూడా చూస్తారు. టీచరు, గురువును కూడా చూస్తారు, ఇక్కడైతే ఈ తండ్రి, టీచరు, గురువు అందరూ గుప్తముగా ఉన్నారు. పిల్లలకు తెలుసు, ఆత్మలమైన మనకు ఇప్పుడు జ్ఞానమనే మూడవ నేత్రము లభించింది. ఇంతకుముందు మూడవ నేత్రము ఉండేది కాదు. ఆత్మ నిద్రిస్తూ ఉండేది. ఇప్పుడు ఆత్మను మేలుకొల్పుతారు, కావున ఆత్మ కూడా గుప్తముగా ఉంది. ఏ విధంగా ఆత్మ వచ్చి శరీరములోకి ప్రవేశిస్తుందో, అదే విధంగా శివబాబా కూడా ఈ శరీరములోకి వచ్చి మనల్ని మళ్ళీ స్వర్గానికి యజమానులుగా చేస్తున్నారు. మేము అనేక సార్లు అర్ధ కల్పము కోసం తండ్రి నుండి వారసత్వాన్ని తీసుకున్నామని బుద్ధి కూడా చెప్తుంది. మళ్ళీ అర్ధకల్పము పోగొట్టుకుంటాము. ఇప్పుడు మళ్ళీ మనం శ్రీమతంపై మన రాజధానిని స్థాపించుకుంటున్నాము. శ్రీమతాన్ని ఇచ్చేవారు కూడా గుప్తంగా ఉన్నారు. మనం పరమపిత పరమాత్మ నుండి గుప్త రీతిలో వింటున్నామని మీ ఆత్మకు తెలుసు. ఆత్మాభిమానిగా తప్పకుండా అవ్వాలి. మొదట ఆత్మ, ఆ తర్వాత శరీరము. ఆత్మ అవినాశీ, తండ్రి కూడా అవినాశీ. తండ్రి ఏ శరీరాన్ని అయితే తీసుకుంటారో అది వినాశీ. ఈ శరీరములోకి వచ్చి పిల్లలూ-పిల్లలూ అని అంటారు మరియు మీ చేత దైవీ సత్యయుగీ స్వరాజ్యము కోసం పురుషార్థం చేయించేందుకు నేను వచ్చాను అని స్మృతినిప్పిస్తారు. పురుషార్థం కూడా పూర్తిగా చేయాలి. సత్యయుగంలో కేవలం మీ రాజ్యమే ఉంటుంది. మీరు రాజ్యం చేసేవారు. మళ్ళీ పునర్జన్మలనైతే తీసుకోవాల్సి ఉంటుంది. ఎవరైతే శ్రీకృష్ణుని వంశావళికి లేక దైవీ కులానికి చెందినవారిగా ఉన్నారో, వారే మళ్ళీ ఉంటారు. ఇతరులు ఇంకెవ్వరూ ఉండరు. చంద్రవంశీ కులము కూడా ఉండదు. ఇవి అర్థం చేసుకునేందుకు చాలా సహజమైన విషయాలు. తప్పకుండా సత్యయుగంలో ఏ ధర్మమూ ఉండేది కాదు. ఇప్పుడైతే చాలా ధర్మాలున్నాయి, పరస్పరంలో పోట్లాడుకుంటూ-గొడవపడుతూ ఉంటారు. అనేక చప్పట్లు మ్రోగుతూ ఉంటాయి. సత్యయుగంలో ధర్మం ఒకటే ఉంటుంది కావున చప్పట్లు మ్రోగవు. కావున పిల్లలైన మీరు గుప్తంగానే మీ రాజ్యాన్ని స్థాపన చేసుకుంటున్నారు, మేము మా రాజ్యంలో ఉన్నత పదవిని పొందేందుకు పురుషార్థం చేస్తున్నామని ప్రతి ఒక్కరు అంటారు. కావున ఇంతటి ధైర్యము కూడా కావాలి. మీ పేరే ఉన్నది శివ శక్తులు, సింహంపై సవారీ ఏమీ జరగదు, ఇలా మహిమను చూపించారు, అందుకే శక్తిని సింహంపై కూర్చోబెడతారు. మీరు సింహంపైన ఏమీ కూర్చోరు. మీరు మాయపై విజయాన్ని పొందేవారు. ఈ పరాక్రమాన్ని చూపిస్తారు, అందుకే మీకు శివ శక్తి సైన్యం అని పేరును పెట్టారు. అలాగే గోపులు కూడా ఉన్నారు కానీ మెజారిటీ మాతలదే. అపవిత్ర ప్రవృత్తి మార్గం నుండి పవిత్ర ప్రవృత్తి మార్గంలోకి మీరు తీసుకువెళ్తారు. మీకు తెలుసు, విష్ణుపురి అయిన సత్యయుగములో మనం చాలా సుఖమయంగా ఉండేవారము. పవిత్రత, సుఖ-శాంతులు అన్నీ ఉండేవి. ఇక్కడైతే ఎంత దుఃఖము ఉంది. ఇంట్లో పిల్లలు కుపుత్రులుగా

ఉంటే ఎంతగా విసిగిస్తారు. అక్కడైతే వారు సదా హర్షితముగా ఉంటారు. అనంతమైన తండ్రి మళ్ళీ అనంతమైన సుఖాన్ని ఇచ్చేందుకు వచ్చారని మీకు తెలుసు. తండ్రి అంటారు, గృహస్థ వ్యవహారంలో ఉండండి, కేవలం బుద్ధిలో వీటిని ధారణ చేయండి - ఈ చదువు బుద్ధికి సంబంధించినది. ఇంట్లో ఉంటూ శ్రీమతంపై నడవండి. అన్న పానీయాల వలన కూడా ప్రభావం పడుతుంది, అందుకే యుక్తిగా నడుచుకోవాలి. ప్రతి ఒక్కరిదీ ఎవరి కర్మబంధనము వారిది. కొందరు బంధనాలలో ఉంటారు, కొందరు బంధనముక్తులుగా ఉంటారు. కొందరైతే చతురతతో భూ-భూ చేస్తూ అనుమతి తీసుకుంటారు. యుక్తులనైతే చాలా అర్థం చేయించారు. వారికి చెప్పండి, తండ్రి ఆజ్ఞ ఉంది, పవిత్రముగా అవ్వండి, నేను మీకు భక్తి ఫలాన్ని ఇవ్వడానికి వచ్చాను. కావున తప్పకుండా భగవంతుని మతముపై నడవాల్సి ఉంటుంది, అప్పుడే శిక్షలు లేకుండా మనం ముక్తి-జీవన్ముక్తులను పొందుతాము. జన్మ-జన్మాంతరాల భారము శిరస్సుపై ఉంది. ఏ విధంగా తండ్రి ఒక్క క్షణంలో ముక్తి-జీవన్ముక్తులను ఇస్తారో, అదే విధంగా శిక్షలు కూడా ఒక్క క్షణంలో లభిస్తాయి, కానీ అనుభవించడము చాలా ఉంటుంది. ఎలాగైతే కాశీలో కత్తుల బావిలో దూకినప్పుడు వారు కొద్ది సమయంలో చాలా శిక్షలు అనుభవిస్తారు, కానీ లెక్కాచారము సమాప్తమైపోతుంది. మీరైతే శిక్షలు అనుభవించకుండా లెక్కాచారాలను సమాప్తం చేసుకోవాలి, అందుకే ఎటువంటి పురుషార్థం చేయాలంటే ఇక శిక్షలు అనుభవించాల్సి ఉండకూడదు. బాబాను స్మృతి చేయడము మంచిది. వినాశనం కూడా ఎదురుగా నిలబడి ఉంది. వినాశన కాలంలో పాండవులకు ప్రీతి బుద్ధి ఉంటుంది. తండ్రి సమ్ముఖంలోకి వచ్చి ప్రీతిని జోడింపజేసారు. మిగిలినవారందరితో ప్రీతిని పెట్టుకుని ఏం చేస్తారు! వారందరూ అంతమవ్వనున్నారు. ఒక్క తండ్రిని స్మృతి చేసేందుకు చాలా పురుషార్థం చేయాలి. బయట నుండి మిత్ర-సంబంధీకులను క్షేమ సమాచారాలను అడగడము జరుగుతుంది, కానీ హృదయం ఒక్క తండ్రితోనే ఉండాలి. దైహిక ప్రేయసీ ప్రియులు ఇంట్లో ఉంటూ ఒకరినొకరు గుర్తు చేసుకుంటూ ఉంటారు. మీరు శివబాబాకు ప్రేయసులుగా అయ్యారు. వారు మీ సమ్ముఖములో ఉన్నారు. వారు మిమ్మల్ని స్మృతి చేస్తారు, మీరు వారిని స్మృతి చేయండి. శివబాబా ఈ శరీరములోకి వచ్చి ఆత్మలకు స్వయంతో నిశ్చితార్థము చేయిస్తారు. దీనిని ఆత్మలు పరమాత్మతో జరిపే కళ్యాణకారీ మేళా అని అంటారు. మీరు జ్ఞాన గంగలు, జ్ఞాన సాగరుడైన తండ్రి ఒక్కరే. తండ్రిని స్మృతి చేయడం ద్వారా వికర్మలు వినాశనమవుతాయి. తండ్రి ఇంకే కష్టాన్ని ఇవ్వరు, కేవలం పవిత్రంగా ఉండాలి. కామం మహాశత్రువు, దీనిపై విజయమును పొందడం ద్వారా మీరు శ్రీకృష్ణపురికి యజమానులుగా అవుతారు. తండ్రి ఆజ్ఞ ఏమిటంటే, పవిత్రంగా అయినట్లయితే 21 జన్మల రాజ్యాన్ని పొందుతారు. పతితులుగా అవ్వడం కన్నా పాత్రలు శుభ్రం చేస్తూ ఉండడము మంచిది. కానీ దేహాభిమానం తొలగని కారణంగా వారసత్వాన్ని కూడా పోగొట్టుకుంటారు. చూడండి, తండ్రి ఎంత గొప్పవారు, పతిత ప్రపంచము, పతిత శరీరములోకి వచ్చారు. శివబాబాను సోమనాథ మందిరంలో పూజిస్తున్నారు. అదే బాబా ఈ సమయంలో చూడండి, ఎంత సాధారణంగా కూర్చున్నారు. ఇప్పుడు స్వయంగా పరమాత్మ శిక్షణనిస్తున్నారు, దీనిపై కూడా నడవకపోతే పదవికి అడ్డుగీతను గీసుకుంటారు.

తండ్రి అంటారు, పిల్లలూ, పవిత్రంగా అవ్వండి. ఇప్పుడు అందరూ భ్రష్టాచారులుగా ఉన్నారు, ఎవరైతే పవిత్రంగా ఉంటారో వారినే శ్రేష్ఠాచారులు అని అంటారు. మీరు అందరినీ శ్రేష్ఠాచారిగా చేయండి అని గవర్నమెంట్ సన్యాసుల సంగఠనను తయారుచేసింది. కానీ శ్రేష్ఠాచారులైతే సత్యయుగంలోనే ఉంటారు. ఇక్కడ ఎవ్వరూ ఉండజాలరు. పవిత్రులనే శ్రేష్ఠులు అని అంటారు. సన్యాసులు పవిత్రంగా ఉంటారు, అయినా వారు అపవిత్రుల నుండే జన్మ తీసుకుంటారు ఎందుకంటే ఇది ఉన్నదే మాయా రాజ్యము. ఎవరూ యోగబలంతో జన్మ అయితే తీసుకోరు. తండ్రి పిల్లలకు అర్థం చేయిస్తారు, హృదయం ఎల్లప్పుడూ స్వచ్ఛంగా ఉండాలి. కొద్దిగా కూడా అహంకారము ఉండకూడదు. పూర్తి పేదవారిగా అయిపోవడము మంచిది. తండ్రి పేదల పెన్నిధి, వాహ్ పేదరికం వాహ్! పేదవారినే షావుకార్లుగా చేయాలి. తండ్రి అంటారు, భారత్ ను నిరుపేద నుండి షావుకారుగా తయారుచేస్తాను. భారతవాసులే అలా అవుతారు మరియు ఎవరైతే శ్రీమతముపై నడుస్తారో, వారే అవుతారు. వారే స్వర్గానికి యజమానులుగా అవ్వగలరు. తండ్రి శ్రీకృష్ణపురికి లేక స్వర్గానికి యజమానులుగా అయ్యేందుకే సహజ రాజయోగాన్ని నేర్పిస్తారు. తండ్రి ఆజ్ఞ ఏమిటంటే, పవిత్రంగా అవ్వండి, మనుష్యులు ఎవ్వరినీ మనం గురువులుగా భావించము. పవిత్రత విషయంలోనే ఎక్కువ గొడవలు జరుగుతాయి. ఎవరినైనా కొడితే, ఇంటి నుండి వెళ్ళగొడితే వారు ఏం చేస్తారు? తండ్రి వారికి శరణు ఇస్తారు, కానీ ఇలా కూడా ఉండకూడదు, బాబా వద్దకు వచ్చాక మళ్ళీ సంబంధీకులు గుర్తుకు రావడము మరియు నష్టపరుస్తూ ఉండడము కాదు. అప్పుడు రెండు ప్రపంచాల నుండి దూరమవుతారు. జ్ఞానాన్ని ధారణ చేయకపోతే బాగుపడరు. పాత నడవడికనే నడుస్తూ ఉంటారు. ఇక్కడైతే ఏ పాపమూ చేయకూడదు. మీరైతే పుణ్యాత్మగా అవ్వాలి. శ్రీమతము ఆధారంగా తమను తాము ప్రశ్నించుకోండి - ఇది పాపమా లేక పుణ్యమా? బాబా అర్థం చేయిస్తారు, ఏ పాపాలనైతే చేసారో, వాటిని తండ్రికి వినిపించడముతో సగం పాపం తొలగిపోతుంది. చాలామంది పిల్లలు చెప్తారు, మేము ఇలా చేసాము, ఇది అపరాధము,

ఫలానా వారితో పతితులుగా అయ్యాము. ఎన్ని వికర్మలు చేసారో తండ్రికైతే తెలుసు కదా. వారు అర్థం చేయిస్తారు, ఇప్పుడు ఏ పాపమూ చేయకండి, లేదంటే శిక్షలు ఒక్కసారిగా వంద రెట్లు అయిపోతాయి, మళ్ళీ ధర్మరాజపురిలో సాక్షాత్కారం చేయిస్తారు - నీవు ఇలాంటి-ఇలాంటి పాపము చేసి దాచేవాడివి. పాపాలు దాగి ఉండలేవు. ఎవరూ చూడకపోవచ్చు, ఆ తండ్రికైతే మంచి రీతిలో తెలుసు కదా. ధర్మరాజు వద్ద మొత్తం ఖాతా ఉంటుంది. ఈశ్వరీయ కార్య వ్యవహారము చాలా అద్భుతంగా మరియు గుప్తంగా ఉంటుంది. ఇలా అంటారు కదా - తప్పకుండా పాపము చేసారు, అందుకే మరుసటి జన్మలో ఛీ-ఛీ ఇంట్లో జన్మ లభించింది. మరి తప్పకుండా జమ అవుతుంది కదా. పైన ఖాతా అయితే ఉంది కదా. ఇప్పుడు ఆ ఖాతా ఇక్కడ ఉంది, అందుకే తండ్రి అర్థం చేయిస్తూ ఉంటారు, ఇప్పుడు ఏ పాపమూ చేయకండి. చిన్న దొంగ అయినా లక్ష యొక్క దొంగతో సమానమే అని అంటారు. నేను చాలా పెద్ద పాపాలు చేస్తున్నాను, తర్వాత పదవి భ్రష్టమైపోతుంది అని భావించాలి. ధారణ జరగకపోతే ఈశ్వరీయ సేవను చేయలేరు, ఇతరుల కళ్యాణము కూడా చేయాలి. ఇలా సమయాన్ని వ్యర్థం చేస్తే, పాపాలు చేస్తూ ఉంటే పదవి తగ్గిపోతుంది. మళ్ళీ కల్ప-కల్పాంతరాల కోసం అదే పదవి అయిపోతుంది, అందుకే ఎంత వీలైతే అంత పురుషార్థం చేయాలి. బాబా వద్దకు ఎందుకు వస్తున్నారు అని అడుగుతారు. సూర్యవంశీ రాజధాని యొక్క వారసత్వాన్ని తీసుకునేందుకు అని అంటారు, కనుక శ్రీమతంపై తప్పకుండా నడవవలసి ఉంటుంది. నా వలన ఏ చెడు పని లేక పాపము జరగడం లేదు కదా అని చూసుకోవాలి, లేదంటే 100 రెట్లు శిక్ష పడుతుంది, మళ్ళీ వెళ్ళి దాస దాసీలుగా అవుతారు. ఇక్కడకు అందుకోసము ఏమైనా వచ్చారా. మమ్మా, బాబా అని అంటున్నప్పుడు నరుని నుండి నారాయణునిగా అవ్వాలి కదా. ధారణ లేకుండా పదవిని ఎలా పొందుతారు. మమ్మా, బాబా అని అంటూ కూడా తల్లిదండ్రుల ఆసనంపై కూర్చోకపోతే పూర్తిగా చదవడంలేదని అర్థం చేసుకుంటారు. మమ్మా, బాబా అయితే నరుని నుండి నారాయణునిగా, నారి నుండి లక్ష్మిగా అవుతారు కదా. మీకు కూడా తండ్రి అదే చదివిస్తారు కదా. కావున తండ్రి నుండి పూర్తి వారసత్వాన్ని తీసుకోవాలి. దాచిపెట్టి-దాచిపెట్టి పాపాలు చేస్తూ ఉండేవారు చాలామంది ఉంటారు, వారు చెప్పరు. ఎంతగా అర్థం చేయించినా కూడా విడిచిపెట్టరు. దొంగకు అలవాటైపోతే దొంగతనం చేయకుండా, అసత్యం చెప్పకుండా ఉండలేడు. సత్యమైన తండ్రితో సత్యాన్నే చెప్పాలి. తండ్రికి చెప్పాలి, నా వలన ఈ పాపము జరిగింది, క్షమించండి. మాయ పాపం చేయించింది. అచ్ఛా, అయినా సత్యము చెప్పారు కనుక పాపం సగం క్షమింపబడవచ్చు. లేదంటే పాపం పెరుగుతూనే ఉంటుంది. కొందరు వ్యాపారంలో పాపం జరుగుతుంది అని అంటారు. వ్యాపారస్థులు పాపాలు చేస్తారు, మళ్ళీ ఆ పాపం తగ్గిపోవాలని ధర్మం చేయడానికి కొంత ధనాన్ని తీస్తారు. పాపం చేసి మళ్ళీ పుణ్యంలో ధనాన్ని వినియోగించడము, ఇది కూడా మంచిదే. మునిగిపోతున్న నావ నుండి లోహం తీయడము, ఇది కూడా మంచిదే. తండ్రి అయితే స్వర్గ స్థాపన చేస్తారు కావున అంతా పుణ్యంలోకే వెళ్ళిపోతుంది. దాన పుణ్యాలు చేసేవారికైతే లభిస్తుంది కదా. తండ్రి ప్రతి ఒక్కరికీ అర్థం చేయిస్తారు, తండ్రి ప్రతి ఒక్క విషయంలో మతాన్ని ఇస్తారు, కావున పిల్లలు ఎప్పుడూ అటువంటి పనులు చేయకూడదు. కానీ, మాయ విడిచిపెట్టదు. మంచి-మంచి వస్తువులు చూస్తే వెంటనే తింటారు లేక తీసేసుకుంటారు. ఇలాంటి-ఇలాంటి పాప కర్మలు చేయడము వలన మీ పదవిని మీరే భ్రష్టపర్చుకుంటారు. చాలామంది పిల్లలు బాబా-బాబా అని అంటూ మళ్ళీ చేతిని విడిచిపెట్టేస్తారు. చేయి విడిచిపెడితే తర్వాత ఎటువంటి పరిస్థితి ఏర్పడుతుంది? మాయ పూర్తిగా పచ్చిగానే తినేస్తుంది, మళ్ళీ వారు గవ్వ విలువ కూడా చేయరు. నంబరువారుగా అయితే ఉంటారు కదా. సుఖధామంలో కొందరైతే రాజ్యం చేస్తారు, కొందరు మళ్ళీ సాధారణమైనవారు కూడా ఉంటారు. అలాగే దాస దాసీలు కూడా ఉంటారు కదా. ఇప్పుడు పిల్లలైన మీకు అనంతమైన తండ్రి నుండి అనంతమైన సుఖం యొక్క వారసత్వం లభిస్తుంది, అందుకే తండ్రి శ్రీమతంపై నడుస్తూ పూర్తి వారసత్వాన్ని తీసుకోండి. మృత్యువు అయితే ఎదురుగా నిలబడి ఉంది. అకాల మృత్యువులైతే జరుగుతాయి కదా. విమానము పడిపోతే అందరూ మరణిస్తారు. ఇలా జరుగుతుందని ఎవరికైనా తెలుస్తుందా. మృత్యువు శిరస్సుపై నిలబడి ఉంది, అందుకే ప్రయత్నించి తండ్రి నుండి పూర్తి వారసత్వాన్ని తీసుకోవాలి. శ్రీమతంపై శరీర నిర్వహణార్థము కర్మలైతే చేయండి. దానితోపాటు ఈ చదువును కూడా చదువుకోండి. తండ్రి యుక్తులనైతే అన్నీ తెలియజేస్తారు. పురుషార్థం చేసి పవిత్రంగా కూడా ఉండాలి. అపవిత్రులుగా అవ్వడం కన్నా ఊడ్వడము, పాత్రలు శుభ్రం చేయడము మంచిది. కానీ దేహీ-అభిమానిగా అవ్వాల్సి ఉంటుంది. పవిత్రతకు గౌరవమైతే ఉంది కదా. పవిత్రంగా అవ్వకపోతే పదవిని కూడా పొందరు. ఇవన్నీ పిల్లలకు వివరణ ఇవ్వడము జరుగుతుంది. పిల్లలైతే వృద్ధి చెందుతూ ఉంటారు. ప్రజలు కూడా చాలామంది తయారవ్వనున్నారు. ఒక రాజుకు ప్రజలైతే సుమారుగా వేల సంఖ్యలో కావాలి కదా. రాజుగా అవ్వడంలో శ్రమ ఉంది. అచ్ఛా!

మధురాతి-మధురమైన సికీలధే పిల్లలకు మాత-పిత బాప్ దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్ మార్నింగ్. ఆత్మిక

పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. ఈ వినాశన కాలంలో హృదయం యొక్క సత్యమైన ప్రీతిని ఒక్క తండ్రితోనే ఉంచాలి. ఒక్కరి స్మృతిలోనే ఉండాలి.

2. సత్యమైన తండ్రితో సదా సత్యముగా ఉండాలి. ఏదీ దాచి పెట్టకూడదు. దేహీ-అభిమానిగా ఉండే శ్రమ చేయాలి. అపవిత్రులుగా ఎప్పుడూ అవ్వకూడదు.

వరదానము:- దుఃఖపు అలల నుండి అతీతంగా ఉంటూ ప్రభువు ప్రేమను అనుభవం చేసే సంతోషమనే ఖజానాతో సంపన్న భవ

సంగమ సమయంలో దుఃఖపు అలలకు సంబంధించిన చాలా విషయాలు ఎదురుగా వస్తాయి కానీ స్వయాన్ని ఆ దుఃఖపు అల దుఃఖితులుగా చేయకూడదు. ఎలాగైతే వేసవి కాలంలో వేడి ఉంటుంది కానీ స్వయాన్ని రక్షించుకోవడము అనేది మనపై ఉంది. కావున దుఃఖం యొక్క విషయాలను వింటూ కూడా మనసుపై వాటి ప్రభావం పడకూడదు. ఎప్పుడైతే అటువంటి దుఃఖపు అలల నుండి అతీతంగా అవుతారో, అప్పుడే ప్రభువుకు ప్రియంగా అవుతారు. ఎవరైతే ఈ విధంగా అతీతంగా మరియు పరమాత్మకు ప్రియంగా ఉంటారో, వారే సంతోషాల ఖజానాలతో సంపన్నంగా ఉంటారు.

స్లోగన్:- ఎవరైతే మాయ యొక్క బహురూపాలను సహజంగానే గుర్తిస్తారో, వారే త్రికాలదర్శులు మరియు త్రినేత్రులు.